


Thank u very much for your kind letter. I have gone with great interest, your mag. It is thrilling to read what I wrote 20 years age. Your mag's contents also are good and interesting. You are really doing a good job, staying away from us, which we could not do from here.
Have a wonderful day. Wishing all the best.

***Yandamuri Veerendranath***

I live in Boston and subscribed to Koumudi monthly email and I keep getting Koumudi's monthly issue release emails.Thanks a lot for great Koumudi issues coming every month.
I am delighted to read articles and it has been a wonderful experience knowing about all great telugu rachayithalu, chitrakarulu, sahithi vethhalu etc.
First thing I open is Eswar's Sitara- Cine Tara to take a look at his movie publicity designs. I have been a big fan of Bapu, Chandra, Uttam, Goli, Gopi, Eawar, Gangadhar, Lanka Bhaskar and many more Telugu artists since my childhood. It is really a refreshing experience to see Eswar's old cine publicity designs now in Koumudi.
I really appreciate your efforts for putting together such a wonderful yester year's drawings, paintings, nice articles every month.

***Thanks,***

***Giri***
**http://www.giri-art.com**
**http://giri-art.blogspot.com**

జూలై నెల ముఖచిత్రం మమ్మల్ని ముందుకి కదలనీయలేదు. అలా చూస్తుండి పోయాము..కవితా, బొమ్మా ఒక దానితో ఒకటి పోటీ పడ్డాయి. కలర్ కాంబినేషన్ అద్భుతంగా కుదిరింది. కవర్ పేజీ నుంచీ లోపలికి వెళుతుంటే ఎవరో ఆత్మీయ అతిథిని విడిచి వెళ్ళినట్లు అనిపించింది. సంచిక మూసేసే ముందు మరోసారి కవర్ పేజీ చూసి మనసులో ముద్రించుకున్నాను.

*కేతవరపు సత్యవాణి*

*డిట్రాయిట్*

అగస్ట్ కవర్ పేజీ కలకాలం దాచుకునేలా ఉంది, మీ కవితతో కలిపి. అవును..ఈ కవితలు వ్రాస్తోంది ఫోటో కవితల కిరణ్‌ప్రభ గారేనా? అన్ని కవర్ పేజీలు కలిపి ఒకచోట కవితా సంపుటిగా పెడితే బావుంటుంది.. ఆలోచించండి..

*సంధ్యారాఘవ్*

*బెంగుళూరు*

గొల్లపూడి మారుతీ రావుగారి ఆత్మకథ ఎప్పుడెప్పుడు చదువుదామా అని ఉంది. భువనచంద్రగారి సమీక్ష మా ఆసక్తిని రెట్టింపు చేసింది. మీరు వేసిన నమూనా అధ్యాయం కూడా పుస్తకం కోసం ఎదురుచూసేలా ఉంది. ఈ 'అమ్మకడుపు చల్లగా' కాపీల కోసం మీకు విడిగా మెయిల్ పంపిస్తున్నాను.

*కందాళ రాఘవాచార్యులు*
*విస్కాన్సిన్*

భువనచంద్ర గారు 'బంగారు కోడి పెట్ట..', 'గువ్వా గోరింకతో..' లాంటి మాస్ పాటలు మాత్రమే వ్రాస్తారని అనుకుంటున్న మాకు వారి వ్యాసం వేసి ఆశ్చర్యభరితుల్ని చేసారు.. ఒక గొప్ప పుస్తకం గురించి ఆయన వ్రాసిన వ్యాసం అంత గొప్పగానూ అనిపించింది. ముఖ్యంగా చివరలో శ్రీనివాస్ గారికి వ్రాసిన 'తీరం చేరలేని ఉత్తరం' కంట తడి పెట్టించింది. ఇంత చక్కటి వ్యాసాన్ని అందించిన మిమ్మల్ని అభినందించాలి.

*కొల్లి రఘునాథ్*
*న్యూఢిల్లీ*

ఈ మధ్య కథల సంఖ్య బాగా పెంచేసారు.. 'కౌముది' కి పాఠకుల ఆదరణే కాకుండా 'రచయిత/ త్రుల' ఆదరణ కూడా పుష్కలంగా లభిస్తోందనడానికి ఇదో పెద్ద ఉదాహరణ. జూలై సంచికలోని 'మాంగల్యానికి మరో అర్థం' కథ బాగానే ఉంది కానీ రచయిత చూపించిన సొల్యూషన్ అస్సలు ఆచరణా యోగ్యంగా లేదు. నాటకీయమైన ముగింపులు కథలకి సాధారణమే కానీ మరీ శవాన్ని కలకాలం దాచుకుంటాననడం అంత కన్విన్సింగ్ గా అనిపించలేదు. ఏమైనా కొత్తకోణంలో ఆలోచించిన రచయిత అభినందనీయులు..

*పోలవరం సూర్యమణి*
*ఆస్టిన్, టెక్సాస్*

జూలై సంచికలోని ఒక్కడుచాలు ఆలోచనాత్మకంగా ఉంది. సమకాలీన సమస్యని చక్కగా విశ్లేషించిన రచయిత అభినందనీయులు. కార్పొరేట్ ఆసుపత్రులు చేసే సేవలకంటే వాటిమీద వచ్చే ఆరోపణలే ఎక్కువగా వుంటున్నాయి. ఒకప్పటి ప్రజా వైద్యశాలల సంస్కృతికీ, ఈనాటి ఫైవ్ స్టార్ హాస్పిటల్స్ కల్చర్ కీ ఎంత తేడా ఉందో...!?

*టి.జి.కె.మూర్తి*
*అడిలాయిడ్ ఆస్ట్రేలియా*

వావ్.. కౌముదిలో అనువాద కథని కూడా ప్రవేశపెట్టారు.. స్ట్రైయిట్ కథలూ, ఒకనాటి మంచి కథలూ, ఇప్పుడు అనువాద కథలూ..'కౌముది' నెల నెలకీ కొత్త వెలుగులు సంతరించుకుంటోంది. ఆంధ్రదేశంలోని ప్రముఖ పత్రికల్లో కనిపించే రచయిత / త్రుల రచనలు ఇంటర్నెట్ లో అందించడం మీకే చెల్లింది. సింపుల్ పాయింట్ని అశోక్ మిత్రన్ గారు ఎంతో సున్నితంగా చెప్పారు. గౌరి గారి అనువాదం కూడా చాలా సరళంగా సాగి. ఒరిజినల్ కథేనేమో అనిపించింది. ఇలాంటి కొత్త కొత్త శీర్షికల్ని అందిస్తున్న మీ కృషికి జోహార్లు.

*ఐర్నేని ఎల్. కాంతారావు*

క్వీన్స్, న్యూయార్క్

ఆర్టిస్ట్ చంద్రగారు కథలు వ్రాస్తారని తెలిసి ఆశ్చర్యపోవడం ఒక ఎత్తు ఐతే అద్భుతమైన శైలితో ఆయన కొన్ని దశాబ్దాల క్రిందటే వ్రాసిన కథ చదివి ఆశ్చర్యపోవడం ఇంకో ఎత్తు. కథా సన్నివేశాలూ, ఇతి వృత్తం ఆధునిక కాలంతో పోల్చి చూడడం సమంజసం కాదు కాబట్టి - ఆయన కథా శైలికి మా అభినందనలు..

*గాజుల పద్మినీ కుమారి*
*బెర్లిన్, జెర్మనీ*

యండమూరి గారిని కూడా 'కౌముది' వేదిక మీదికి ఆహ్వానించి మన పత్రిక స్థాయిని మరింత పెంచారు. కమ్మర్షియల్ నవలలకి ఆ-యన తెచ్చిన పాపులారిటీ నిస్సందేహంగా ప్రశంసనీయం. అందుకు ఆయన్ని అభినందించి తీరాలి. కేవలం ఫిక్షన్ కాకుండా రచనా టెక్నిక్ లని వివరించే ఆయన వ్యాసాలు ప్రచురించడం మీ సంపాదక శైలికి ఉదాహరణ. మొట్ట మొదటి అధ్యాయమే చాలా బిగువుగా సాగింది. వచ్చేనెలకోసం ఎదురు చూస్తుంటాం. యండమూరి గారితో ప్రత్యేక ఇంటర్వ్యూ ఏమైనా వెయ్యకూడదూ..?

*పత్తిపాటి శంకర్రావు, రాచెస్టర్, కెనడా*
*సుంకర శ్రీదేవి, యు.కె*
*కె.ఎస్.వి. సత్యవతి , హైదరాబాదు*

'కౌముది' లో యండమూరి గారి శీర్షిక చూసిన మాకు పూర్తిగా ఆంధ్ర దేశంలోనే ఉన్నట్లనిపించింది. దశాబ్దాల క్రిందటి తెలుగు పత్రికా లోకాన్ని ఇంటర్నెట్ లో చూపిస్తున్న మీకు మా అభినందనలు..

*రాచకొండ అభినవ్*
*మలేషియా*

వసుంధర గారి సస్పెన్స్ కథల ప్రారంభం అదిరింది. మళ్ళీ అపరాధ పరిశోధన రోజులు గుర్తొస్తున్నాయి. ఇంత నాస్టాల్జిక్ ఫీలింగ్స్ కలగచేయాలన్న ఆలోచన ఎలా వచ్చిందండీ..? మరిన్ని ఇలాంటి శీర్షికలు అందించండి.. వసుంధర గారి కొత్త కథలు కూడా అందించండి..

*మాగంటి కల్యాణ్*
*లాస్ యేంజల్స్*

'కవితా కౌముది' లో పి.వాణి గారి కవిత చాలా బాగుంది. ఆలోచింపచేసింది. కొత్త కొత్త రచయిత / త్రు లకి మీరిస్తున్న ప్రోత్సాహం అమూల్యం.

*రంగనాయకి*
*విశాఖపట్నం*

ఈశ్వరరెడ్డి గారి మొదటి సినిమా కబుర్లు చదువుతుంటే లోగడ మీరు రాసిన శ్రీనివాస రెడ్డి గారి ఇంటర్వ్యూ గుర్తొచ్చింది. కల్పిత కథలకంటే ఆసక్తికరంగా, సాగే ఈ వాస్తవ చిత్రాలు ఎంతో బాగుంటున్నాయి. హిట్ చిత్రం దర్శకుడై ఉండి కూడా గతాన్ని అద్దంలా మన

ముందు ఉంచిన ఈశ్వర రెడ్డి గారి వ్యక్తిత్వాన్ని మేము శతథా అభినందిస్తున్నాం. ఇలాంటి వినయమే వారికి మరిన్ని విజయాలని చేకూరుస్తుంది. బెస్ట్‌విషెస్ టు ఈశ్వరరెడ్డి గారు..

*మోచర్ల పూర్ణచంద్ర రావు*
*సెయింట్ పాల్, మిన్నిసోటా*

అయ్యా రాజు గారూ..మీ అమెరికామెడీతో మమ్మల్ని తినేశారు.. ఇంతకీ మీరు లండన్ నుంచీ తిరిగి రాగానే మీకు గిన్నిస్ బుక్ ప్రవేశం దొరికిందో లేదో మరో ఎపిసోడ్ వ్రాస్తారని ఎదురు చూస్తుంటాం..

*మీ అభిమాని*
*ఆస్టిన్, టెక్సస్*

వంగూరి గారి గిన్నిస్ ఫీట్ బావుంది. అయ్యా..ఒక్కసారి మీరు భరతనాట్యం డ్రెస్ తో ఉన్న ఫోటో ఒకటి ఈ సారి వెయ్యండి.. మీరేమీ వ్రాయకపోయినా ఫర్వాలేదు.. ఆ ఫోటోనే మమ్మల్ని పదే పదే నవ్విస్తుందని గ్యారంటీ..

*సత్యప్రకాశ్ రుద్రవరం*
*ఫ్లొరిడా*

తోటకూర ప్రసాద్ గారి 'మామంచి టీచర్లు' బావుంది. నాన్నా, కుమారుల అనుబంధాన్నీ. గురు శిష్య సంబంధాన్ని అపురూపమైన పదాలతో తెలియచేసారు..

*తాత సత్యేంద్రకుమార్*
*కోల్‌కటా.*

జ్ఞానప్రసూన గారి అమ్మగారి గురించిన వ్యాసం మాకు కంట తడి పెట్టించింది. ఎప్పుడో జరిగి పోయిన సంఘటనలే ఐనా ఒక తరం స్త్రీల మూగవేదనకి అద్దం ఈ వ్యాసం.

*అద్దంకి రాజకుమారి*
*చెన్నై*

కౌముది పత్రిక ఈ రోజే చూసాను. చాలా బావుంది. కథలన్నీ చక్కగా ఉన్నాయి. ముఖ్యంగా ఆకునూరి మురళీకృష్ణ గారి కథ అద్భుతంగా వుంది.

***K. Audisesha Reddy***
***23-1-1256, Aravind Nagar, Nellore(A.P), INDIA 524003***

నమస్తే ..నాపేరు శోభ, న్యూజిలాండ్ నుంచీ వ్రాస్తున్నాను. ఈ మధ్య కాలంలో నేను తెలుగు పుస్తకాలు చదివి చాలాకాలమైంది. దాదాపు 7 సంవత్సరాలుగా ఈ దేశం వచ్చిన వద్దనుంచీ తెలుగు పుస్తకాలే కరువయ్యాయి. ఇంటర్ నెట్ లో వస్తున్న మీ పత్రిక నాకు ఎడారిలో ఒయాసిస్‌లా అనిపిస్తోంది. ఇంత మంచి సాహిత్యాన్ని అందిస్తున్నందుకు మరోసారి అభినందనలు

*శోభ, న్యూజిలాండ్*

****